# ప్రజాస్వరం
PRAJASWARAM తెలుగు దినపత్రిక

MHR TV

మెదక్ సంపుటి : 18 సంచిక : 328 శనివారం, జులై 26, 2025 పేజీలు:4 వెల: 1 రూ/

Published from Hyderabad, Medak Nalgonda, Karimnagar, Warangal, Khammam






హైదరాబాద్: తెలంగాణ క్యాబినెట్ సమావేశం వాయిదా పడింది. శుక్రవారం సెక్రటరియేట్ లో జరగాల్సిన మంత్రివర్గ సమావేశాన్ని సోమవారానికి వాయిదా వేసినట్లు అధికారులు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన మంత్రివర్గం సమావేశం జరగాల్సి ఉంది. కానీ మంత్రులంతా ఢిల్లీలో ఉండటంతో కేబినెట్ భేటీని వాయిదా వేశారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో పాటు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, వాకిటి శ్రీహరి ఢిల్లీలో జరుగుతున్న ఏఐసీసీ సమావేశంలో పాల్గొంటున్నారు. దాంతో మంత్రివర్గ సమావేశం వాయిదా వేసినట్లు తెలుస్తోంది. కేబినెట్ భేటీని సోమవారం మధ్యాహ్నం 2 గంటలకు నిర్వహించే అవకాశముంది.

# మాల్దీవులకు భారత్ బంపరాఫర్



మాలె : మాల్దీవులకు భారత్ భారీ నజరానా ప్రకటించింది. 2 రోజుల పర్యటన కోసం ప్రధాని నరేంద్ర మోడీ మాల్దీవులకు వెళ్లారు. ఆ దేశ అధ్యక్షుడు మహ్మద్ ముయిజ్జుతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రెండు దేశాల మధ్య కొన్ని కీలక ఒప్పందాలు జరిగాయి. 'లైన్ ఆఫ్ క్రెడిట్' అంటే మాల్దీవులకు ఇచ్చే రుణాన్ని రూ.4,850 కోట్లకు పెంచారు. అలాగే భారత్ నుంచి మాల్దీవులకు 72 సైనిక వాహనాలను సప్లయ్ చేస్తారు. అద్దు సిటీలో భారీ రోడ్లు, డ్రైనేజి ప్రాజెక్టులను ప్రధాని మోడీ, ముయిజ్జుతో కలిసి ప్రారంభించారు. ఇండియా-మాల్దీవుల మధ్య ఫ్రీ ట్రేడింగ్ అగ్రిమెంట్ పై చర్చలు జరుగుతాయని అధికారులు ప్రకటించారు. భారత్ అవుట్ అంటూ ప్రచారం చేసుకొని అధికారం చేపట్టారు ముయిజ్జు. బాయ్ కాట్ మాల్దీవ్స్ పిలుపుతో భారత్ నుంచి పర్యాటకుల సంఖ్య బాగా తగ్గిపోవడంతో ఆ దేశం టూరిజం ఇండస్ట్రీ దారుణంగా దెబ్బతింది.

దాంతో ముయిజ్జు ఇప్పుడు చైనాతో కాకుండా భారత్ తో కలసి పనిచేయాలని డిసైడ్ అయ్యారు. శనివారం జరిగే మాల్దీవుల స్వాతంత్ర్య వేడుకల్లో ప్రధాని మోడీ గౌరవ అతిధిగా పాల్గొంటున్నారు.

## పూంచ్‌లో ల్యాండ్ మైన్ పేలుడు

### జవాన్ మృతి



పూంచ్ జిల్లాలో ల్యాండ్‌మైన్ పేలుడు సంభవించింది. ఈ ఇన్సిడెంట్ లో ఒక సైనికుడు చనిపోయారు. మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. 7వ రెజిమెంట్ కు చెందిన నాయబ్ సుబేదార్ హరి రామ్, హవల్దార్ గజేంద్ర సింగ్, సిపాయి లలిత్ కుమార్ సాధారణ గస్తీలో ఉన్న టైంలో ఇలా జరిగింది. ఆ ఏరియాలో పాతిపెట్టిన ఏం 16 ల్యాండ్ మైన్ బ్లాస్ట్ అయింది. దీంతో, నాయబ్ సుబేదార్ హరి రామ్ మరణించారు. హవల్దార్ గజేంద్ర సింగ్, సిపాయి లలిత్ కుమార్ కు గాయాలయ్యాయి. వారిని హాస్పిటల్ కు తరలించి ట్రీట్ మెంట్ ఇస్తున్నారు. ఈ సంఘటనపై అధికారులు దర్యాప్తు చేస్తున్నారు.

# భారత్ మరింత అలర్ట్‌గా ఉండాలి

## సీడీఎస్ అనిల్ చౌహాన్ సూచన



సైన్యం ఎప్పుడూ అలర్ట్ గా ఉండాలని.. ఏ క్షణంలో అయినా యుద్ధం చేసేందుకు రెడీ కావాలని చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ (సీడీఎస్) అనిల్ చౌహాన్ అన్నారు. మన దేశం 365 రోజులూ అప్రమత్తతతో వ్యవహరించాలని సూచించారు. వెపన్స్ తో పాటు ఇతర లేటెస్ట్ టెక్నాలజీ గురించి మిలటరీకి పూర్తి అవగాహన ఉండాలని చెప్పారు. యుద్ధాలు జరిగే తీరు మారిందని.. స్కాలర్ వారియర్స్, ఇన్ఫో-టెక్ వంటి సాంకేతికతలు వార్ లో మిక్స్ అవుతాయని తెలిపారు. ఆపరేషన్ సిందూర్ ఇంకా కొనసాగుతోందని అనిల్ చౌహాన్ అన్నారు. ఫ్యూచర్ లో సైనికులు మూడు రకాల స్కిల్స్ కలిగి ఉంటారని ఆయన తెలిపారు.

మిగతా 2లో

# కేంద్రం మౌనం..

## ధన్‌ఖడ్‌కు విపక్షాల వీడ్కోలు విందు



**న్యూఢిల్లీ** ఉపరాష్ట్రపతి పదవికి రాజీనామా చేసిన జగ్‌దీప్ ధన్‌ఖడ్‌కు ప్రతిపక్షాలు వీడ్కోలు విందు ఏర్పాట్లు చేసేందుకు సిద్ధమైనట్లు సమాచారం. అనారోగ్య కారణాల దృష్ట్యా ధన్‌ఖడ్ ఇటీవల రాజీనామా చేయగా, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము దానిని ఆమోదించారు. అయితే, ఆయన రాజీనామాకు ఇతర కారణాలు కూడా ఉండొచ్చని ప్రతిపక్షాలు అనుమానిస్తున్నాయి. ఉపరాష్ట్రపతి ఎన్నికల నిర్వహణకు ఎన్నికల సంఘం ఏర్పాట్లు చేస్తోంది. ఇటీవల జరిగిన బీఏసీ సమావేశంలో ధన్‌ఖడ్‌కు వీడ్కోలు పలకాలని కాంగ్రెస్ నేత జైరామ్ రమేశ్ డిమాండ్ చేయగా, కేంద్రం ప్రభుత్వం స్పందించలేదని వార్తలు వచ్చాయి. ఈ నేపథ్యంలో ప్రతిపక్షాలు ఆయనకు వీడ్కోలు విందు ఏర్పాటు చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. ఈ కార్యక్రమానికి ఆయనను ఆహ్వానించినట్లు తెలుస్తోంది.

## స్థానిక సంస్థల ఎన్నికలకు

# సిద్ధం అవ్వండి

### - ఎలక్షన్ కమిషన్ ఆదేశాలు




**హైదరాబాద్** తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల సంఘం విస్తృత సన్నాహాలు చేస్తోంది. ఈ ప్రక్రియలో భాగంగా సమగ్ర ప్రణాళికలను సిద్ధం చేయాలని అన్ని జిల్లాల కలెక్టర్లకు రాష్ట్ర ఎన్నికల సంఘం కీలక ఆదేశాలు జారీ చేసింది. హైకోర్టు ఇచ్చిన ఆదేశాలకు అనుగుణంగా సెప్టెంబర్ 30 నాటికి ఈ ఎన్నికల ప్రక్రియను పూర్తి చేయాలని ఎస్ఈసీ లక్ష్యంగా పెట్టుకుంది. ఈ దిశగా జిల్లా యంత్రాంగాలు ఎన్నికల నిర్వహణకు అవసరమైన సన్నాహాలను వేగవంతం చేస్తున్నాయి. ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు అవసరమైన వనరుల లభ్యతను అంచనా వేయడానికి రాష్ట్ర ఎన్నికల సంఘం కలెక్టర్లకు కొన్ని సూచనలు చేసింది. ఆయా జిల్లాల్లో ఎన్నికలను ఎన్ని విడతల్లో నిర్వహించాల్సి ఉంటుంది అనే అంశంపై స్పష్టమైన ప్రణాళికలను రూపొందించాలని సూచించింది. ఓటర్ల జాబితా తయారీ వంటి ప్రాథమిక అంశాలపై కూడా వివరాలు అందించాలని కలెక్టర్లను కోరింది. ఇది ఎన్నికల ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించడానికి అవసరమైన కార్యాచరణను ఖరారు చేయడానికి

మిగతా 2లో

# ఐఏఎస్ శ్రీలక్ష్మికి హైకోర్టులో చుక్కెదురు

## - ఇక రంగంలోకి దిగనున్న సీబీఐ



**హైదరాబాద్** ఐఏఎస్ ఆఫీసర్ శ్రీలక్ష్మికి తెలంగాణ హైకోర్టులో శుక్రవారం ఎదురుదెబ్బ తగిలింది. ఓబుళాపురం అక్రమ మైనింగ్ కేసులో తనపై నమోదైనే కేసును కొట్టివేయాలంటూ ఆమె హైకోర్టులో రివిజన్ పిటిషన్ దాఖలు చేశారు. తనను నిర్దోషిగా ప్రకటించాలని పిటిషన్‌లో శ్రీలక్ష్మి కోరారు. ఐఏఎస్ పిటిషన్‌పై విచారణ జరిపిన హైకోర్టు ధర్మాసనం సీబీఐ, ప్రతివాదుల వాదనలను పరిగణనలోకి తీసుకుంది. తాజాగా ఆమె పిటిషన్‌ను కోర్టు కొట్టివేసింది. మైనింగ్ కేసులో ఇదివరకే కోర్టు ఆమెను నిందితురాలిగా తేల్చింది. తెలంగాణ కోర్టు తీర్పు రావడంతో ఓబుళాపురం అక్రమ మైనింగ్ కేసులో ఐఏఎస్ శ్రీలక్ష్మి పాత్రపై సీబీఐ విచారణ చేపట్టనుంది. ఓబులాపురం కేసు నుంచి ఐఏఎస్ అధికారిణి శ్రీలక్ష్మి బయటపడ్డారని అంతా అనుకున్నారు. కానీ కేసులో శిక్షలు ఖరారైన మరుసటి రోజే సుప్రీంకోర్టు ఆమెకు షాకిచ్చింది. ఈ కేసు నుంచి శ్రీలక్ష్మిని హైకోర్టు గతంలోనే డిశ్చార్జ్ చేసింది. అయితే హైకోర్టు తీర్పును పక్కన పెట్టిన సుప్రీంకోర్టు ఐఏఎస్ శ్రీలక్ష్మి పాత్రపై విచారణ చేయాలని ఆదేశించింది.

మిగతా 2లో



## 'కన్వర్టెడ్ బీసీ' అనే పదాన్ని

# రేవంత్ రెడ్డి కొత్తగా తీసుకు వచ్చారు

### - ఆయనకు గోబెల్స్ బహుమతి ఇవ్వాలని చురక

**హైదరాబాద్** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బీసీ కాదంటూ బీసీ సమాజాన్ని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అవమానించారని బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు అన్నారు.

రాహుల్ గాంధీ గురించి అడిగితే కాంగ్రెస్ నాయకులు ఏం చెబుతారని ఆయన ప్రశ్నించారు. హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడుతూ, మోదీ కన్వర్టెడ్ బీసీ అనే పదాన్ని రేవంత్ రెడ్డి కొత్తగా తీసుకు వచ్చారని విమర్శించారు. అందుకు ఆయనకు గోబెల్స్ బహుమతి ఇవ్వాలని ఎద్దేవా చేశారు.

రాష్ట్ర బీజేపీ కమిటీలో 20 పోస్టులు మాత్రమే ఉన్నాయని రామచందర్ రావు అన్నారు. ఎనిమిది మంది ఉపాధ్యక్షులు, ముగ్గురు ప్రధాన కార్యదర్శులు, ఏడుగురు కార్యదర్శులు, ఒక కోశాధికారి పోస్టు ఉన్నాయని తెలిపారు. కాంగ్రెస్ కుటుంబ పార్టీ అయినందువల్లే జంబో కమిటీ ఉంటుందని ఎద్దేవా చేశారు. గత ఐదేళ్లుగా తనకు ఎలాంటి రాష్ట్ర పదవి లేదని, ఇప్పుడు అధ్యక్షుడిగా ఎన్నికయ్యానని అన్నారు.

## తల్లాడ సొసైటీలో యూరియా కష్టాలు

సత్తుపల్లి, : తల్లాడ సొసైటీలో యూరియా కోసం రైతులకు కష్టాలు తప్పడం లేదు. శుక్రవారం సొసైటీ వద్ద యూరియా లారీని రైతులు అడ్డుకొని ధర్నా చేపట్టారు. తమ సొసైటీకి కేటాయించిన యూరియా బస్తాలను మరో సొసైటీకి మళ్లించడంపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. తల్లాడ సొసైటీలోని రైతులకు సకాలంలో యూరియా అందించాలని డిమాండ్ చేశారు. రోజురోజుకు యూరియా కొరత పెరుగుతుండటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.

## జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

ఖమ్మం, : మరో మూడు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశముందనే సూచనల నేపథ్యాన ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఖమ్మం కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీసు కమిషనర్ సునీల్ దత్ వేర్వేరు ప్రకటనల్లో సూచించారు. ప్రతీ పోలీస్ స్టేషన్ పరిధిలో చెరువులు, కుంటల వద్ద నీటి ప్రవాహాన్ని పరిశీలిస్తూ ప్రజలకు అప్రమత్తం చేయాలని అధికారులకు ఆదేశించినట్లు సీపీ తెలిపారు. జలపాతాల వద్ద సెల్ఫీల కోసం పోయి ఆపదలో చిక్కుకోవద్దని వారు సూచించారు.

## అధికారులు పట్టదా నా గోడు...

పాలేరు, : వరద నీటి నుంచి చెరుకు పంటను కాపాడాలని అమ్మగూడెం రైతు అడపాల రమేష్ బాబు వేడుకుంటున్నారు. పై నుంచి వచ్చే వరద ప్రభావం చెరుకు పంటపై పడుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కింద రైతులు ర్యాంపు ఏర్పాటు చేయటం వల్ల నీరు మొత్తం చెరుకు తోటలో నిలిచిందని అధికారులకు పలుమార్లు చెప్పినా పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు పట్టించుకోకపోతే కలెక్టరేట్ వద్ద నిరాహార దీక్ష చేస్తానని చెప్పారు.

## మధిర ట్యాంక్ బండ్ అభివృద్ధికి
# రూ. 6.02 కోట్లు

మధిర, : మధిరలోని పెద్ద చెరువును ట్యాంక్ బండ్ గా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం రూ. 6.02 కోట్ల నిధులను మంజూరు చేసింది. ట్యాంక్ బండ్ వద్ద పర్యాటకులకు సదుపాయాల కల్పనలో భాగంగా కాటేజీలు, రెస్టారెంట్, విశ్రాంతి గదులు నిర్మించనుండగా, పిల్లలకు ఆటపరికరాలు ఏర్పాటు చేయనున్నారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చొరవతో ఈ నిధులు మంజూరు కాగా, పనులు పూర్తయితే ట్యాంక్ బండ్ ప్రాంతం పర్యాటక కేంద్రంగా మారనుంది.

## ఉపకార వేతనాలకు దరఖాస్తులు

వైరా, : మైనార్టీ విద్యార్థులు 2025-26 ఏడాదికి గాను పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనాల కోసం ఈపాస్ వెబ్ సైట్ లో దరఖాస్తు చేసుకోవాలని ఖమ్మం జిల్లా మైనార్టీ సంక్షేమాధికారి బి. పురంధర్ సూచించారు. దరఖాస్తుకు సెప్టెంబర్ 30వరకు గడువు ఉందని తెలిపారు. అలాగే, 2023-24, 2024-25 సంవత్సరాలకు సంబంధించి పెండింగ్ దరఖాస్తులను కళాశాల యాజమాన్యాలు ఈనెల 31లోగా అందజేయాలని ఆయన ఆదేశించారు.

## చైన్ స్నాచర్ అరెస్ట్.. రిమాండ్ కు తరలింపు

వర్ధన్నపేట, : ఈ నెల 7వ తేదీన పర్వతగిరి మండలం చింత నెక్కొండ గ్రామ శివారులో డ్రాగన్ ఫ్రూట్స్ అమ్ముతున్న మహిళ మెడలో నుంచి ఇద్దరు వ్యక్తులు టూవీలర్ మీద వచ్చి పుస్తెలతాడు అపహరించారు. కేసు నమోదు చేసిన పర్వతగిరి ఎస్సై ప్రవీణ్, సీఐ బి రాజగోపాల్ విచారణ జరిపి, నిన్న ఇద్దరిలో ఒక నిందితుడు నెల్లికుదురు మండలం ఔసలితండాకు చెందిన మౌర్య నరేష్ ను సమాచారం మేరకు అదుపులోకి తీసుకొని విచారించగా జల్సాలకు అలవాటు పడి చైన్ స్నాచింగ్ చేశానని నేరాన్ని ఒప్పుకున్నాడని పోలీసులు తెలిపారు.

## విద్యార్థులకు ఒత్తిడి లేని విద్య అందించాలి: కుమారస్వామి



మహబూబాబాద్, : గురుకులాల్లో చదువుతున్న విద్యార్థులకు ఒత్తిడి లేని విద్యను అందించాలని చైల్డ్ లైన్ ప్రొటెక్షన్ ఫోరం రాష్ట్ర జనరల్ సెక్రటరీ కుమారస్వామి శుక్రవారం అన్నారు. నెల్లికుదురు మండల కేంద్రంలోని కేజీబీవీని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులను వదిలిపెట్టి ఆశ్రమ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు స్వేచ్ఛాయుతమైన వాతావరణం కల్పించాలన్నారు.

## పెరుగుతున్న పాకాల నీటి మట్టం

నర్సంపేట, : గత నాలుగు రోజుల నుండి ఎండతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలకు మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ, గంగారం మండలాలలో కురిసిన భారీ వర్షాల కారణంగా వస్తున్న వర్షపు నీటితో వరంగల్ జిల్లా ఖానాపురం మండలం పాకాల సరస్సులో క్రమక్రమంగా నీటి మట్టం పెరుగుతుంది. శుక్రవారం నాటికి 23. 5 అడుగులకు చేరుకుంది. ఇలాగే మరో రెండు భారీ వర్షాలు కురిస్తే అతి త్వరలో పాకాల సరస్సు మత్తడి పరువాలు తొక్కే అవకాశం ఉందని అధికారులు అన్నారు.

## బొగత జలపాతం వద్ద తగ్గని వరద ఉధృతి

ములుగు, : ములుగు జిల్లా వాజేడు మండలం చీకుపల్లి లోని బొగత జలపాతం కు శుక్రవారం ఉదయం వరకు వరద తాకిడి అలాగే ఉంది. మూడు రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా ఎగువ ప్రాంతాల నుంచి భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది. దీంతో జలపాతం ప్రమాదకర స్థాయిలో ప్రవహిస్తుంది. అటవీశాఖ ఉన్నతాధికారులు ఈనెల 26 వరకు జలపాతం సందర్శన నిలిపివేసిన విషయం తెలిసిందే. వరద ఇలాగే కొనసాగితే మరికొన్ని రోజులు సందర్శన నిలిపివేయనున్నట్లు అటవీశాఖ అధికారులు వెల్లడించారు.

## భూ నిర్వాసితులపై నమోదైన కేసు కొట్టివేత



సిద్దిపేట, : భూ నిర్వాసితులపై నమోదైన కేసును సిద్దిపేట జిల్లా కోర్టు కొట్టివేసిందని నిర్వాసితులు తెలిపారు. 2022లో అప్పటి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఎదుట గౌరవెల్లి భూ నిర్వాసితులు ఆందోళన చేయగా 17మందిపై కేసు నమోదైంది. అందులో నలుగురు నిర్వాసితులైన తదితరులు 42 రోజులు జైలులో ఉండి కండీషన్ బెయిల్ పై వచ్చారు. సరైన సాక్ష్యాలు లేని కారణంగా భూ నిర్వాసితులపై నమోదైన కేసును కొట్టివేసినట్లు ఈ సందర్భంగా వారు హర్షం వ్యక్తం చేశారు.

## కేసు వివరాలను మీడియాకు వివరించిన సీఐ వెంకట్ రాజా గౌడ్

మెదక్, : నిర్లక్ష్యంగా లారీ నడిపి ఒక వ్యక్తిని చంపిన కేసులో రాజస్థాన్ కు చెందిన లారీ డ్రైవర్, క్లీనర్ ను అరెస్టు చేసినట్టు రామాయంపేట సీఐ వెంకట్ రాజా గౌడ్ తెలిపారు. గురువారం కేసు వివరాలను మీడియాకు వివరించారు. నార్సింగి మండలం వల్లూరు శివారులో సాయంత్రం రాజస్థాన్ కు చెందిన డ్రైవర్ మోహిన్, క్లీనర్ ఖాసీం లారీతో ఢీకొట్టి కాల్వల సత్తిరెడ్డిని చంపారని పేర్కొన్నారు.

## ఎంఆర్ఓ కు ఉపాధ్యాయ, ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రం




నారాయణఖేడ్, : సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం మనూర్ మండల తహసీల్దార్ కు ఉపాధ్యాయ, ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని శుక్రవారం ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ వారు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటీఎఫ్ జిల్లా కార్యదర్శి ఏషప్ప, యుటీఎఫ్ మండల అధ్యక్షులు జ్యోతిర్లింగం, ఈటీఎస్ యుటీఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి రాములు, టీపీటీఎఫ్ విజయ్ కుమార్, వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు మచందర్, అశోక్, వెంకటేశం, రవీందర్, రామకృష్ణారెడ్డి, మల్లికార్జున్, విట్టల్, రాజు, తదితర ఉపాధ్యాయులందరు పాల్గొన్నారు.

## ఇండస్ట్రియల్ జోన్లను వేగంగా అభివృద్ధి చేయాలి

సంగారెడ్డి, : జిల్లాలో ఇండస్ట్రియల్ జోన్లను వేగంగా అభివృద్ధి చేయాలని కలెక్టర్ ప్రావీణ్య ఆదేశించారు. సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్‌లో శుక్రవారం అధికారులతో సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ సిగాచీ పరిశ్రమల లాంటి ప్రమాదాలు జరగకుండా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. టీజీఐ పాస్ ద్వారా వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.

## శ్రీ వైకుంఠపురంలో శ్రావణమాస పూజలు

ఆందోల్, : సంగారెడ్డి పట్టణ శివారులోని శ్రీ వైకుంఠపురంలో శ్రావణమాస పూజలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. దేవాలయ ప్రధాన అర్చకులు వరదాచార్యులు ఆధ్వర్యంలో మహాలక్ష్మి అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు చేశారు. అనంతరం హోమ కార్యక్రమాన్ని జరిపించారు. ఆగస్టు 23వ తేదీ వరకు శ్రావణమాస పూజా కార్యక్రమాలు జరుగుతాయని దేవాలయ కమిటీ సభ్యులు తెలిపారు.

## నూతన ఎస్సైని కలిసిన నాయకులు

పటాన్‌చెరు,: సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం జిన్నారం మండల కేంద్రంలో నూతన ఎస్సైగా పదవి బాధ్యతలు చేపట్టిన హనుమంతును స్థానిక నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరి సహాయ సహకారాలు కావాలని అయన కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రతాపరెడ్డి, రాజిరెడ్డి, పోలీస్ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## జూరాలకు భారీ వరద.. 12 గేట్లు ఎత్తివేత

వనపర్తి, : వనపర్తి జిల్లా ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టుకు శుక్రవారం వరద ప్రవాహం మళ్లీ పెరిగింది. ఎగువన కురుస్తున్న వర్షాలతో ప్రాజెక్టులోకి 80, 000 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది. దీంతో అధికారులు 12 గేట్లను ఎత్తివేసి 88, 980 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. జలవిద్యుత్ కేంద్రంలో ఐదు యూనిట్లలో విద్యుత్ ఉత్పత్తి కొనసాగుతోంది. వరద పెరిగే అవకాశం ఉన్నందున దిగువ ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు కోరారు.

## వీరారెడ్డి సేవలు చిరస్మరణీయం
### - ప్రశాంత్ కుమార్ రెడ్డి



మక్తల్, : వనపర్తి జిల్లా ఆత్మకూరు పట్టణ కేంద్రంలో మక్తల్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే వీరారెడ్డి జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో భాగంగా స్థానిక పట్టణ కేంద్రంలో వీరారెడ్డి చిత్రపటానికి పూలమాల వేశారు. అనంతరం ప్రభుత్వాసుపత్రిలో రోగులకు వీరారెడ్డి తనయుడు, డీసీసీ ప్రెసిడెంట్ ప్రశాంత్ కుమార్ రెడ్డి పండ్లను, బ్రెడ్లు పంపిణీ చేశారు. వీరారెడ్డి సేవలు చిరస్మరణీయమని వారు అన్నారు.

## వనపర్తి 32వ వార్డులో డ్రైడే ఫ్రైడే కార్యక్రమం

వనపర్తి,: వనపర్తి 32వ వార్డులో నిర్వహించిన డ్రైడే ఫ్రైడే కార్యక్రమంలో స్థానిక తాజా మాజీ కౌన్సిలర్ పెండెం నాగన్న యాదవ్, ఏఎన్ఎం చంద్రమ్మ, ఆశా వర్కర్లు శ్యామల, మహేశ్వరి, మున్సిపల్ కామాటి కొండల్ శుక్రవారం పాల్గొన్నారు. వర్షాకాలం ప్రారంభం కావడంతో దోమల బెడద నివారణకు ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాల్సిన ఆవశ్యకతను ఈ సందర్భంగా అందరూ గుర్తు చేసుకున్నారు. ఇళ్ల ముందు పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించడం, నీటి తొట్టెలు, హౌసులు, కొబ్బరి బోండాలు, డ్రైనేజీలను శుభ్రం చేసుకోవడం ద్వారా వ్యాధుల బారిన పడకుండా ఉంటారన్నారు.

## "రైసింగ్ తెలంగాణ 2047"పై మిర్యాలగూడలో అవగాహన కార్యక్రమం

మిర్యాలగూడ, : రైసింగ్ తెలంగాణ 2047" 100 రోజుల అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా మిర్యాలగూడ పురపాలక సంఘం అధికారులు పట్టణంలో అవగాహన కల్పిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని రాజీవ్ చౌక్ దగ్గర్లో పలు వ్యాపార సంస్థలకు, వ్యాపారస్తులకు ట్రేడ్ లైసెన్స్, టాక్స్ తదితర అంశాలపై మున్సిపల్ కమీషనర్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో శాఖాపరమైన తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ అధికారులతో పాటు, ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు




## ఐఏఎస్ శ్రీలక్ష్మికి హైకోర్టులో చుక్కెదురు

త్వరలో విచారణ చేయాలని మే మొదటి వారంలోనే కోర్టు సీబీఐకి సూచించింది. కర్ణాటకకు చెందిన బిజినెస్ మ్యాన్ గాలి జనార్ధన్ రెడ్డికి సంబంధించిన ఓబులాపురం మైనింగ్ కేసులో అప్పటి ప్రభుత్వంలో మైనింగ్ శాఖ ఉన్నతాధికారిగా ఐఏఎస్ శ్రీలక్ష్మి ఉన్నారు. అవకతవకలకు పాల్పడి గాలి జనార్ధన్ రెడ్డికి అర్హత లేకపోయినా లీజులు కట్టబెట్టారని సీబీఐ ఆరోపించింది. ఆమె పలు తప్పిదాలు చేసినట్లు సీబీఐ కేసులు నమోదు చేసి విచారణ జరిపింది. గాలి జనార్ధన్ రెడ్డికి సహాయం చేసినందుకు ఆర్థిక ప్రయోజనాలు కూడా పొందినట్లుగా అభియోగాలు ఉన్నాయి. ఈ కేసుతో తనకు సంబంధం లేదని మొదట సీబీఐ కోర్టులో డిశ్చార్జ్ పిటిషన్ వేయగా, కోర్టు కొట్టి వేసింది. తరువాత హైకోర్టులో పిటిషన్ వేశారు. 2022లో హైకోర్టు ఆమెను కేసు నుంచి డిశ్చార్జ్ చేస్తూ తీర్పిచ్చింది. తాము చూపించిన ఆధారాలను పరిగణనలోకి తీసుకోకుండా హైకోర్టు శ్రీలక్ష్మిని కేసు నుంచి డిశ్చార్జ్ చేశారని సుప్రీంకోర్టులో సీబీఐ పిటిషన్ వేసింది. విచారణ జరిపిన సుప్రీంకోర్టు మూడు నెలల్లోగా విచారణ చేయాలని సీబీఐకి సూచించింది. దాంతో శ్రీలక్ష్మికి మళ్లీ కష్టాలు మొదలయ్యాయి. ఓబుళాపురం మైనింగ్ కేసులో నిందితుడు గాలి జనార్ధన్ రెడ్డికి సీబీఐ కోర్టు ఏడేళ్ల జైలు శిక్ష విధిస్తూ తీర్పు వెలువరించింది. గాలి జనార్ధన్ రెడ్డితో పాటు శ్రీనివాస్ రెడ్డి, రాజగోపాల్, అలీఖాన్‌లతో పాటు ఓఎంసీ కంపెనీని సీబీఐ కోర్టు దోషులుగా తేల్చింది. ఇందులో ఏ1గా ఉన్న శ్రీనివాసరెడ్డి సహా నిందితులందరికీ 7 ఏళ్లు జైలుశిక్ష విధించారు. ఓఎంసీ కంపెనీకి లక్ష జరిమానా విధించారు. ఏపీ (అనంతపురం), కర్ణాటక సరిహద్దుల్లో పర్మిషన్ కు మించి ఐరన్ ఓర్ తవ్వేసి.. రాష్ట్ర సరిహద్దులు సైతం చెరిపేశారని కేసులున్నాయి. 2009లో సీబీఐ రంగంలోకి దిగింది. సీబీఐ మాజీ జేడీ లక్ష్మీనారాయణ బళ్లారి నుంచి గాలి జనార్ధన్ రెడ్డిని అరెస్ట్ చేయగా.. కొన్నేళ్ల జైల్లో ఉన్న తరువాత బెయిల్ మీద వ్యాపారవేత్త విడుదలయ్యారు.

## స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం అవ్వండి

దోహదపడుతుంది. ఈ సమగ్ర ప్రణాళికలు ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి జాప్యం లేకుండా సకాలంలో పూర్తి చేయడానికి సహాయపడతాయి. జిల్లా స్థాయిలో ఎన్నికల సామగ్రిని సమకూర్చుకోవడం, పోలింగ్ కేంద్రాలను గుర్తించడం, భద్రతా ఏర్పాట్లు వంటి అంశాలపై కూడా కలెక్టర్లు దృష్టి సారించాలని ఎస్ఈసీ స్పష్టం చేసింది. ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించింది. మొత్తంగా ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని తెలిపింది. హైకోర్టు ఆదేశాలకు అనుగుణంగా ఎన్నికలను కచ్చితంగా సెప్టెంబర్ 30లోగా నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల సంఘం స్పష్టం చేసింది. ఈ మేరకు అన్ని జిల్లాల కలెక్టర్లు ఎన్నికల నిర్వహణకు పూర్తిగా సిద్ధంగా ఉండాలని నిర్దేశించింది. హైకోర్టు ఆదేశాలను పక్కాగా పాటించి, నిర్ణీత గడువులోగా ఎన్నికల ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయాలని ఎస్ఈసీ లక్ష్యంగా పెట్టుకుంది. ఈ ప్రక్రియలో పారదర్శకతను, నిష్పక్షపాతాన్ని పాటించడం అత్యంత ముఖ్యం. ప్రజాస్వామ్య ప్రక్రియలో స్థానిక సంస్థల ఎన్నికలు కీలక పాత్ర పోషిస్తాయి. ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలు ప్రజలకు చేరడంలో స్థానిక సంస్థలు వారధులుగా పనిచేస్తాయి. కాబట్టి సకాలంలో ఎన్నికలు నిర్వహించడం ప్రజాస్వామ్య విలువల పరిరక్షణకు, స్థానిక పాలన బలోపేతానికి దోహదపడుతుంది. ఈ ఆదేశాలతో తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ మరింత వేగవంతం కానుంది. అంతే కాకుండా జిల్లా యంత్రాంగాలు ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని సన్నాహాలను ప్రారంభిస్తాయి. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సంబంధించి తెలంగాణ కేబినెట్‌లో చర్చించనున్నారు.

## భారత్ మరింత అలర్ట్‌గా ఉండాలి

స్కాలర్ వారియర్స్, ఇన్ఫర్మేషన్ వారియర్స్, టెక్నాలజీ వారియర్స్ గా వారిని అభివర్ణించారు. ఏదైనా యుద్ధం జరిగితే రన్నర్ అప్స్ ఉండరని.. అందుకే సైన్యాలు ఎప్పుడూ అలర్ట్ గా ఉండాలని అనిల్ చౌహాన్ వెల్లడించారు.

# యువకుడి సూసైడ్

బోథ్, : బజరత్నూర్ మండలంలోని దేగామ గ్రామానికి చెందిన యువకుడు తీగల నిఖిల్ (21) ఆదివారం పురుగుమందు తాగి ఆత్మహత్యాయత్నం చేశాడు. విషయం తెలిసిన స్థానికులు అతన్ని రిమ్స్ ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ గురువారం రాత్రి మృతిచెందాడు. ఈ ఘటనపై కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

## పేదల మేలుకోసమే ప్రభుత్వ పథకాలు

ఆదిలాబాద్,: జన్నారం జ్యోతి గార్డెన్స్‌లో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే బొజ్జు, కలెక్టర్ కుమార్ దీపక్ పాల్గొన్నారు. లబ్ధిదారులకు రేషన్ కార్డులు, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు, గౌడ కిట్లు పంపిణీ చేశారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో అధికారులు, ఏఎంసీ చైర్మన్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలి

ఖానాపూర్,: ప్రజల మేలుకోసమే వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని లక్షెట్టిపేట మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్, స్పెషల్ ఆఫీసర్ మారుతి ప్రసాద్ అన్నారు. శుక్రవారం మున్సిపాలిటీ ఆవరణలో పట్టణ ప్రజల కోసం వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. భారీ వర్షాలు పడుతున్న నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని వారు స్పష్టం చేశారు. పరిసరాల పరిశుభ్రతను పాటించాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

## రైతులకు మంచి సేవలు అందించేందుకు కృషి

ముథోల్, : రైతులకు మంచి సేవలు అందించేందుకు కృషి చేస్తున్నామని జన్నారం మండల మార్కెట్ కమిటీ చైర్మన్ దుర్గం లక్ష్మీనారాయణ అన్నారు. శుక్రవారం జన్నారంలోని మార్కెట్ కమిటీ కార్యాలయంలో పాలకవర్గ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పలు విషయాలపై పాలకవర్గ సభ్యులు చర్చించారు. ప్రభుత్వ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ పసివుల్లా, డైరెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## డబుల్ బెడ్ రూం సముదాయం పరిశీలించిన మున్సిపల్ డీఈ

నిర్మల్, : కురుస్తున్న వర్షాల దృష్ట్యా ముందస్తు చర్యలు తీసుకున్నందుకు నిర్మల్ మున్సిపల్ డీఈ హరి భువన్ ఎల్లపల్లి డబుల్ బెడ్ రూం సముదాయాన్ని శుక్రవారం సందర్శించారు. కుండపోత వర్షాల కారణంగా డబుల్ బెడ్ రూం సముదాయ పరిసరాలు దుర్గంధ భరితంగా మారుతున్నాయి. పారిశుధ్యం క్లోరినేషన్, ఫాగింగ్ లు చేపడతామన్నారు. వ్యక్తిగత పరిసరాల శుభ్రత పాటించాలన్నారు. ఇందులో మాజీ కౌన్సిలర్లు మొహమ్మద్ ముజాహిద్ అలీ, రఫీ ఖురేషి, సయ్యద్ మజహర్ లు ఉన్నారు

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

పెద్దపల్లి, : సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ కోరారు. పెద్దపల్లి పట్టణంలో శుక్రవారం డ్రైడే ఫ్రైడే కార్యక్రమంలో భాగంగా ప్రతి వార్డులో ఇంటి యజమానులకు అవగాహన నిర్వహించారు. కమిషనర్ మాట్లాడుతూ మూడు రోజుల నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉందని, పట్టణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఇంటి చుట్టూ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని కోరారు.

## నేటి నుంచి కొండగట్టులో శ్రావణ సప్తహా ఉత్సవాలు

కరీంనగర్, : కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో శుక్రవారం నుంచి శ్రావణ సప్తహా ఉత్సవాలు ప్రారంభం కానున్నట్లు ఈఓ శ్రీకాంత్ రావు తెలిపారు. ఏడు రోజులపాటు నిర్వహించే వేడుకల్లో స్వామి వారికి ఫల పంచామృత అభిషేకం, సహస్ర కుంకుమార్చన, పట్టు వస్త్రాలంకరణ, అలాగే శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి, అమ్మవారికి అభిషేకాలు, సహస్ర నామార్చన, తదితర పూజా కార్యక్రమాలను అర్చకులు, వేద పండితులు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

# ప్రజాస్వరం
PRAJASWARAM తెలుగు దినపత్రిక

హైదరాబాద్ శనివారం 26, జులై 2025

## మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట


## ప్రజలందరూ సురక్షితంగా ఉండాలి.

**వర్షాల నేపథ్యంలో జాగ్రత్త లు పాటించండి..**

**కంట్రోల్ రూమ్ ఏర్పాటు 9391942254**

**ఇబ్బందులు ఎదురైతే ఫోన్ చేయండి..**

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



మెదక్ జూలై 25 (ప్రజా స్వరం) జిల్లాలో కొనసాగుతున్న వర్షాల నేపథ్యంలో అత్యవసర పరిస్థితులు ఎదురైన వెంటనే స్పందించేందుకు మెదక్ కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ 9391942254, 24/7 పనిచేస్తుందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ శుక్రవారం ఒక ప్రకటన లో తెలిపారు. భారీ వర్షాల వల్ల వరదలు, ఇళ్లకు నష్టం, రహదారులు ధ్వంసం, చెట్లు కూలిపోవడం వంటి విపత్కర పరిస్థితులు ఎదురైన సందర్భంలో వెంటనే కంట్రోల్ రూమ్ కు 9391942254 సమాచారం అందించాలని అన్నారు. వర్షాల వల్ల ముంపుకు గురైన ప్రాంతాల్లో సహాయక చర్యలు చేపట్టేలా అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ స్పష్టం చేశారు.

## భూభారతి, రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలిబీమేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టరు విజయేందర్ రెడ్డి



**శామీర్ పేట జూలై 25(ప్రజా స్వరం)** భూభారతి, రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టరు విజయేందర్ రెడ్డి రెవెన్యూ అధికారులను ఆదేశించారు. శుక్రవారం భూభారతి, రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తు ల పరిష్కార దిశలో భాగంగా ఆర్డిఓ కీసర కార్యాలయాన్ని అదనపు కలెక్టరు తనిఖీ చేసారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టరు మాట్లాడుతూ భూభారతి ఆన్ లైన్ ద్వారా, రెవెన్యూ సదస్సులలో దరఖాస్తు దారులు ఇచ్చిన దరఖాస్తు లు ఎంత వరకు పరిష్కారమయ్యాయని ఆర్డిఓ ఉపేందర్ రెడ్డిని అడిగి తెలుసుకున్నారు. దరఖాస్తుల పరిష్కారానికి అవుతున్న జాప్యానికి గల కారణాలను పరిశీలించారు. సాంకేతిక పరమైన ఏమైన ఇబ్బందులు ఉన్నట్లయితే వెంటనే క్లియర్ చేసుకోవాలని, దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను అదనపు కలెక్టరు పరిశీలించారు.

## మున్సిపాలిటీ పరిధిలో మిషన్ భగీరథ పైప్ లైన్ నిర్మాణ పనులకు టిపిసిసి సభ్యులు చౌదరి సుప్రభాత్ రావు శంకుస్థాపన.



**రామాయంపేట. 25.( ప్రజా సర్వం)** మెదక్ జిల్లా రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలో మిషన్ భగీరథ పైప్ లైన్ నిర్మాణ పనులకు టిపిసిసి సభ్యులు చౌదరి సుప్రభాత్ రావు శంకుస్థాపన చేశారు. ఐదో వార్డ్ పరిధిలోని శ్రీనగర్ కాలనీ వద్ద పైప్లైన్ నిర్మాణ పనులకు ఆయన భూమి పూజ నిర్వహించారు. ఎమ్మెల్యే రోహిత్ రావు ఆదేశాల మేరకు పైప్ లైన్ నిర్మాణ పనులు ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. అమృత్ 2.0 పథకం ద్వారా మున్సిపాలిటీకి ఏడు కోట్ల రూపాయల నిధులు మంజూరు కాగా వాటితో రెండు ట్యాంకుల నిర్మాణం, ప్రతి ఇంటికి త్రాగునీరు అందించేందుకు పైప్ లైన్ నిర్మాణం చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు చౌదరి సుప్రభాత్ రావు, మహంకాళి దేవాలయ కమిటీ డైరెక్టర్ దారం సంతోష్, కాంగ్రెస్ నాయకులు పోచమ్మల అశ్విని శ్రీనివాస్, యేనిశెట్టి అశోక్ గుప్తా, వినయ్ సాగర్, చింతల స్వామి. కాలనీవాసులు పాల్గొన్నారు

## వర్షాకాలంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల వల్ల తగ్గు జాగ్రత్తలు పాటించాలి
- ఏదైనా ప్రమాదాలు జరిగితే సంబంధిత అధికారులకు తెలియజేయాలి
- శామీర్ పేట మండల కాంగ్రెస్ పార్టీ ప్రధానకార్యదర్శి తుంకి. రమేష్



శామీర్ పేట జులై 25(ప్రజా స్వరం): తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని శామీర్ పేట మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి తుంకి రమేష్ అన్నారు. ప్రజల అప్రమత్తంగా ఉండి తగ్గు జాగ్రత్తలు తీసుకోవడంతో పాటు సంబంధిత అధికారులకు సహకరించాలని శుక్రవారం ఒక ప్రకటనలో ఆయన పేర్కొన్నారు. శిథిలావస్థకు చేరిన కూలిపోయే స్థితిలో ఉన్న ఇండ్లలో ఉండరాదని అలా ఎక్కడైనా ఉంటే వెంటనే మున్సిపాలిటీ అధికారులకు వెంటనే సమాచారం అందించా లన్నారు. వర్షాలు మరో రెండు రోజులు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో ప్రయాణాలను వాయిదా వేసుకోవాలని సూచించారు. విద్యుత్ స్తంభాలకు వీలైనంత దూరంగా ఉండాలని, ఈదురు గాలులు, వర్షాల కారణంగా కరెంట్ వైర్లు తెగిపడే ప్రమాదం ఉండడంతో సంబంధిత అధికారులకు సమాచారం అందించాలన్నారు. వేడి చేసి చల్లార్చిన నీరు త్రాగడం ద్వారా సీజనల్ వ్యాధులను అరికట్ట వచ్చున్నారు. వ్యక్తిగత పరిసరాలు పరిశుభ్రత పాటిస్తూ, వర్షపు నీరు నిల్వ ఉండడం వల్ల దోమలు క్రిమి కీటకాలు వృద్ధి చెందుతాయని వాటివల్ల కలరా, టైఫాయిడ్, మలేరియా వంటి వ్యాధులు వచ్చే అవకాశం ఉందని ముఖ్యంగా చిన్నపిల్లల పట్ల జాగ్రత్త తీసుకోవాలని అన్నారు. విద్యార్థులు పాఠశాలలకు వెళ్లేటప్పుడు తగ్గు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

# రాష్ట్రంలోని మున్నూరు కాపులందరినీ ఏకం చేస్తాం..

**ఏ చలో వేములవాడ కార్యక్రమంలో శామీర్ పేటకట్ట మైసమ్మ వద్ద పుటం పురుషోత్తం రావుకు ఘన స్వాగతం...**

**ఏ కట్ట మైసమ్మ దర్శనం అనంతరం గజమాలతో సత్కరించిన: మున్నూరు కాపు సంఘం శామీర్ పేట మండలఅధ్యక్షుడు చాట్లపల్లి నర్సింగరావు**






శామీర్ పేట జూలై 25(ప్రజా స్వరం): రాష్ట్రంలోని మున్నూరు కాపులందరినీ సంఘటితం చేయడానికి తాను ఎల్లవేళలా కృషి చేస్తానని, మున్నూరు కాపులకు కార్పొరేషన్ ఏర్పాటు అయ్యేంతవరకు పోరాడుతామని తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపుల సంఘం అధ్యక్షుడు పుటం పురుషోత్తంరావు అన్నారు. శుక్రవారం చలో వేములవాడ కార్యక్రమంలో భాగంగా హైదరాబాదులోని రాజరాజేశ్వరి గార్డెన్ నుంచి పెద్ద ఎత్తున ర్యాలీతో శామీర్ పేటకు చేరుకున్నారు. ఈ సందర్భంగా శామీర్ పేట మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు చాట్లపల్లి నర్సింగరావు ఆధ్వర్యంలో పుటం పురుషోత్తం రావును గజమాలతో సత్కరించి ఘన స్వాగతం పలికారు. అనంతరం కట్ట మైసమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్నూరు కాపుల ఆత్మగౌరవ బావుటా ఎగురవేయడానికి ర్యాలీ నిర్వహిస్తున్నామని చెప్పారు. మున్నూరు కాపులందరినీ సంఘటితం చేసి ఐక్యంగా ఉంచేందుకు కృషి చేస్తామని తెలిపారు. హైదరాబాద్ రాజరాజేశ్వరి గార్డెన్ నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ రాష్ట్రంలోని అన్ని జిల్లాల నాయకులతో కలుపుకుంటూ వేములవాడ చేరుకుంటుందని చెప్పారు. వేములవాడలోని రాజరాజేశ్వర ఆలయంలో స్వామి వారిని దర్శించుకుని బద్ది పోచమ్మకు బోనం సమర్పిస్తామని పేర్కొన్నారు. ప్రభుత్వంతో సఖ్యతతో ఉంటూనే మా సమస్యలను పరిష్కరించుకుంటామని వెల్లడించారు. చలో వేములవాడకు అనూహ్య స్పందన లభించిందని సహకరించిన మున్నూరు కాపు సంఘాల నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మున్నూరు కాపు సంఘం గౌరవ అధ్యక్షుడు మామిండ్ల శ్రీనివాస్ పటేల్, మున్నూరు కాపు శామీర్ పేట మండల అధ్యక్షుడు చాట్లపల్లి నర్సింగరావు, వేల్పుల శ్రీనివాస్ పటేల్, తోట లక్ష్మణ్, కార్తీక్, సుధాకర్, రమేష్, చంద్రశేఖర్, మధు, క్యాతం రవి, వాసనమరి నరసింహారావు, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

# వర్షాకాలంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల వల్ల తగ్గు జాగ్రత్తలు పాటించాలి
- ఏదైనా ప్రమాదాలు జరిగితే సంబంధిత అధికారులకు తెలియజేయాలి
- శామీర్ పేట మండల కాంగ్రెస్ పార్టీ ప్రధానకార్యదర్శి తుంకి. రమేష్



**శామీర్ పేట జులై 25(ప్రజా స్వరం):** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని శామీర్ పేట మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి తుంకి రమేష్ అన్నారు. ప్రజల అప్రమత్తంగా ఉండి తగ్గు జాగ్రత్తలు తీసుకోవడంతో పాటు సంబంధిత అధికారులకు సహకరించాలని శుక్రవారం ఒక ప్రకటనలో ఆయన పేర్కొన్నారు. శిథిలావస్థకు చేరిన కూలిపోయే స్థితిలో ఉన్న ఇండ్లలో ఉండరాదని అలా ఎక్కడైనా ఉంటే వెంటనే మున్సిపాలిటీ అధికారులకు వెంటనే సమాచారం అందించా లన్నారు. వర్షాలు మరో రెండు రోజులు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో ప్రయాణాలను వాయిదా వేసుకోవాలని సూచించారు. విద్యుత్ స్తంభాలకు వీలైనంత దూరంగా ఉండాలని, ఈదురు గాలులు, వర్షాల కారణంగా కరెంట్ వైర్లు తెగిపడే ప్రమాదం ఉండడంతో సంబంధిత అధికారులకు సమాచారం అందించాలన్నారు. వేడి చేసి చల్లార్చిన నీరు త్రాగడం ద్వారా సీజనల్ వ్యాధులను అరికట్ట వచ్చున్నారు. వ్యక్తిగత పరిసరాలు పరిశుభ్రత పాటిస్తూ, వర్షపు నీరు నిల్వ ఉండడం వల్ల దోమలు క్రిమి కీటకాలు వృద్ధి చెందుతాయని వాటివల్ల కలరా, టైఫాయిడ్, మలేరియా వంటి వ్యాధులు వచ్చే అవకాశం ఉందని ముఖ్యంగా చిన్నపిల్లల పట్ల జాగ్రత్త తీసుకోవాలని అన్నారు. విద్యార్థులు పాఠశాలలకు వెళ్లేటప్పుడు తగ్గు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలి



**వర్గల్ జూలై 25 (ప్రజాస్వరం) :** స్థానిక సంస్థల ఎన్నికల కోసం మండల కేంద్రమైన వర్గల్ లో బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు బొల్లిపల్లి తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం బీజేపీ సన్నాహక కార్యాశాల నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రతి గ్రామంలో బీజేపీ పార్టీ జెండా ఎగురవేయాలి అని ధీమా వ్యక్తం చేశారు. అలాగే రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో అని స్థానాలు కైవసం చేసుకోవాలని వారు పిలుపునిచ్చారు. గజ్వేల్ ఎన్నికల ఇంచార్జి, మండల ప్రభారి ఎల్లు రాంరెడ్డి మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీలో కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు ఉంటుందని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో ఇలాంటి విభేదాలు లేకుండా పనిచేయాలని వారు సూచించారు. సీనియర్ నాయకుడు నందన్ గౌడ్ మాట్లాడుతూ ప్రతి బీజేపీ కార్యకర్త వచ్చే ఎన్నికల్లో కష్టపడాలి. బీజేపీ అంటే ప్రజలకు ఒక నమ్మకం అని ఎంపీ ఎన్నికల్లో ఎలా కష్టపడమో అలానే కష్టపడి అని స్థానాలు కైవైసం చేసుకోవాలి అని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఇందిరమ్మ ఇండ్లు వారి అనుకులంగా ఉన్న వారికి ఇస్తున్నారని ప్రతి పేదవారికి ఇచ్చే విధంగా ప్రణాళిక వేసుకోవాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం నిధులతో ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని ప్రతి గ్రామంలో కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన సంక్షేమ పథకాలు గురించి తెలియజేలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ కనకయ్య, మండల కౌన్సిల్ మెంబర్ బుచ్చిరెడ్డి, మండల కోశాధికారి శ్రీనివాస్ గుప్తా, ఉపాధ్యక్షులు యాదగిరి,రవి, మాజీ ఉపాధ్యక్షులు శంకర్ గౌడ్,ప్రదీప్ గౌడ్ బీజేవైఎం జిల్లా కార్యదర్శి బబ్బురి రవీందర్, బూత్ అధ్యక్షులు మరియు బీజేపీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### అర్ధరాత్రి సమయంలో

## నిఘా మరింత పటిష్టం

జగిత్యాల, : శాంతి భద్రతల పరిరక్షణకు గస్తీని మరింత ముమ్మరం చేసి నైట్ బీట్ వ్యవస్థను మరింత బలోపేతం చేస్తూ జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పెట్రోలింగ్ నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. గురువారం రాత్రి ఒంటి గంట సమయంలో జిల్లా ఎస్పీ జిల్లాలోని జగిత్యాల, కోరుట్ల ప్రాంతాల్లో పెట్రోలింగ్ వ్యవస్థను స్వయంగా పరిశీలించారు.

### సమస్యలు పరిష్కరించాలని

## ఎమ్మార్వోకు వినతి

రామగుండం, : విద్యారంగం మరియు ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలని ఎమ్మార్వోకు డెమోక్రటిక్ టీచర్ ఫెడరేషన్ ప్రతినిధులు వినతి పత్రం ఇచ్చినట్టు శుక్రవారం తెలిపారు. మండల అధ్యక్షులు ఉమామహేశ్వర, ప్రధాన కార్యదర్శి రమేష్, జిల్లా ఉపాధ్యక్షుడు కిరణ్ కుమార్, రాష్ట్ర కౌన్సిలర్ సుదర్శన్ రెడ్డి, కమిటీ సభ్యులు స్నేహలత, కళావతి, చంద్రశేఖర్, శ్యామల, శారద, తదితరులు పాల్గొన్నారు.

### బీహార్‌లో 61 లక్షలకుపైగా

## ఓటర్లు అవుట్ !

న్యూఢిల్లీ : దేశవ్యాప్తంగా సంచలనం రేపుతున్న బీహార్‌లోని ఎస్ఐఆర్ ప్రక్రియ ముగింపు దశకు చేరుకుంది. శుక్రవారంతో ఈ ప్రక్రియ ముగియనుంది. అయినా ఇంకా అవసరమైన పత్రాలు సమర్పించని వారు సుమారు ఏడు లక్షల మంది ఉన్నారు. ఎన్నికల కమిషన్ గురువారం వెల్లడించిన సమాచారం ప్రకారం 91.32 శాత మంది (7.21 కోట్ల మంది) ఓటర్లు ఇప్పటి వరకూ గణన ఫారంలు సమర్పించారు. వీటిని స్వీకరించి డిజిటలైజ్ చేసినట్లు ఇసి తెలిపింది. వీరు పేర్లన్నంటినీ కూడా ఆగస్టు 1న ప్రచురించే ముసాయిదా ఓటర్ల జాబితాలో చేర్చనున్నారు. ఈ ఏడాది జనవరి ఓటర్ల జాబితా ప్రకారం రాష్ట్రంలో 7,89,69,844 మంది ఓటర్లు ఉన్నారు. ఈ జాబితాను స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రకారం సవరణ చేస్తున్న సంగతి తెలిసిందే. ఇసి సమాచారం ప్రకారమే వీరిలో 7.21 కోట్ల మంది ఫారంలు సమర్పించారు. 21.6 మంది మరణించిన ఓటర్లు కాగా, మరో 31.5 లక్ష మంది ఓటర్లు రాష్ట్రం నుంచి శాశ్వతంగా వలస వెళ్లారు. ఏడు లక్షమంది ఓటర్లు గణన ఫారంలు సమర్పించలేదు. ఒకటి కంటే ఎక్కువ చోట్ల ఓటు నమోదు చేసుకున్న ఓటర్లు ఏడు లక్షల మంది, గుర్తించలేని ఓటర్లు లక్ష మంది ఉన్నారని ఇసి తన సమాచారంలో వెల్లడించింది. దీని ప్రకారం ఆగస్టు 1న ప్రచురించే ఈ జాబితాలో ఈ 61 మంది పేర్లను తొలగించనున్నారు. ఎస్ఐఆర్ మార్గదర్శకాల ప్రకారం నూతన ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచురించిన తరువాత ఈ జాబితా కాపీని రాష్ట్రంలోని 12 ప్రధాన రాజకీయపార్టీలకు అందిస్తారు

ప్రజాస్వరం
PRAJASWARAM
తెలుగు దినపత్రిక
హైదరాబాద్ శనివారం 26, జులై 2025
మేడ్చల్, రంగారెడ్డి, వికారాబాద్

# గోరా జీవిత సర్వస్వం హేతువాదం

హేతువాదం అనే తాత్విక విధానాన్ని విశ్వసించి అనుసరించే వారిని హేతువాదులు అంటారు. హేతువు అంటే కారణం అని అర్థం. ఏదైనా ఒక విషయాన్ని గుడ్డిగా విశ్వసించకుండా దానికి కారణాలను అన్వేషించడం లేదా ఆరా తీయడాన్ని హేతువాదం అంటారు. జ్ఞానానికి లేదా ఋజువుకు "హేతువు" లేదా "కారణం" అనేది మాత్రమే నమ్మదగిన ఆధారం అని భావించే తాత్విక ధోరణిని హేతువాదం అంటారు. హేతువాదానికి శాస్త్రీయ దృక్పథం పునాది. మానవుడే కొలమానం, మనిషి అన్నిటికీ మూలం అనే మూలసూత్రాలతో హేతువాదం ఆవిర్భవించింది. గోరా'గా ప్రసిద్ధులైన గోపరాజు రామచంద్రరావు నాస్తికుడిగా, హేతువాదిగా, గాంధేయవాదిగా తెలుగు వారందరికీ సుపరిచితులు. ఆయన దృష్టిలో ఆస్తికత, హేతువాదం రెండు భిన్న ధ్రువాలు. నేటి సమాజంలో అగ్ర, నిమ్న జాతులనే వర్ణ బేధాలు, అంధ విశ్వాసాలు పెరగటానికి ఆస్తికతే కారణం అని ఆయన గట్టి నమ్మకం. మానవులందరూ ఒకటే అన్న భావం పెరగాలంటే, అది ఒక్క నాస్తికవాదం వల్లనే సాధ్యమని విశ్వసించి, నాస్తికభావాల ప్రచారం కోసం తన జీవితమంతా వెచ్చించారు గోరా. పెళ్ళికి ముందే సెక్స్ పై అవగాహనలు, కుటుంబ నియంత్రణ, వీటితో పాటు అప్పటి తెలుగు సమాజంలో ఎన్నో విప్లవాత్మక మార్పులను తెచ్చిపెట్టిన ఘనత గోరాదే. గోరా ప్రస్తుత ఒరిస్సా రాష్ట్రంలో ఉన్న ఛత్రపూర్ అనే కుగ్రామంలో, 1902, నవంబరు 15 న ఉన్నతకుల హిందూ కుటుంబంలో వెంకట సుబ్బారావు, రాజ్యలక్ష్మి దంపతులకు జన్మించారు. పర్లాకిమిడిలో ప్రాథమిక విద్యాభాసం పూర్తిచేసిన తర్వాత 1913లో పిఠాపురం రాజా కళాశాల ఉన్నత పాఠశాలలో చదివారు. 1920లో పిఠాపురం రాజా అనుబంధ కళాశాలలో ఇంటర్మీడియట్ పూర్తిచేసిన గోరా, అప్పుడే ప్రారంభమౌతున్న సహాయ నిరాకరణోద్యమంలో కాలూనారు. 1922లో మద్రాసు ప్రెసిడెన్సీ కళాశాలలో వృక్షశాస్త్రంలో బి.ఏ చేశారు. రామచంద్రరావు వృక్ష శాస్త్రంలో డిగ్రీ చదివి, మద్రాసు ప్రెసిడెన్సీ కాలేజీలో అదే శాస్త్రంలో మాస్టర్ డిగ్రీలో ఉత్తీర్ణుడయ్యారు. 1922 లో సరస్వతిని ఆమె 10 ఏళ్ళ ప్రాయంలోనే వివాహం చేసుకున్నారు. మధురలోని మిషన్ కళాశాలలో అధ్యాపకుడిగా చేరాడు. కోయంబత్తూరు వ్యవసాయ కళాశాలలో ప్రత్తి పరిశోధనా సహాయకుడిగా, తర్వాత కొలంబోలోని ఒక కళాశాలలో జీవశాస్త్ర అధ్యాపకునిగా, 1928లో కాకినాడ కళాశాలలో అధ్యాపకునిగా పనిచేశారు. తాను నడిచే మార్గం తండ్రికి ఇష్టం లేకపోవడంతో 1928 లో భార్య, పిల్లలతో ఇంటిని వదిలేసి వచ్చారు. స్వతంత్ర భావాలుగల గోరా ఎక్కడా ఉద్యోగంలో నిలువలేక పోయారు. ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా లాంటి ఉద్యమాలలో పాల్గొని బ్రిటిష్ ప్రభుత్వపు జైల్లలో కఠిన శిక్షలు అనుభవించారు. గోరా అనేక రచనలను చేశారు. సంఘం, ఆర్థిక సమత అనే పత్రికలను నడిపారు. వర్ణవ్యవస్థ, అంటరానితనం మీద తన యుద్ధాన్ని ప్రకటించిన గోరా 1940 లోఆయన భార్యతో కలసి నాస్తిక కేంద్రాన్ని, కృష్ణా జిల్లాలోని ఒక గ్రామంలో ప్రారంభించారు. దేశస్వాతంత్ర్యం సందర్భంగా, 1947 లో, కేంద్రాన్ని విజయవాడకు తరలించారు. 1944లో మహాత్మా గాంధీ కోరిక మేరకు అఖిల భారత కాంగ్రేస్ ఆర్గనైజర్‌గా అలహాబాద్, ఢిల్లీలలో పనిచేశారు. స్వాతంత్ర్య సమరయోధుని గానేకాక, సాంఘిక, ఆర్థిక సమానత్వ సాధనకు, మూఢ నమ్మకాల నిర్మూలనకు, ప్రజల్లో శాస్త్రీయ దృష్టిని పెంపొందించ డానికి, వయోజన విద్యా వ్యాప్తికి, కుల, మత తత్వాల నిర్మూలనకు అనితర కృషి గోరా సల్పారు. గాంధీతో నాస్తికత్వంపై చర్చలు జరిపి, అస్పృశ్యతా నిర్మూలన కోసం కృషి చేసారు. దళితుల దేవాలయ ప్రవేశాన్ని, సమష్టి భోజనాలను, వివాహాలను విస్తృతంగా ఆయన నిర్వహించారు. ఆయనకు తొమ్మిది మంది సంతానం. సంతానానికి ఆయన సందిర్భోచితంగా పేర్లు పెట్టారు. ఉప్పు సత్యాగ్రహం కాలంలో పుట్టినందున లవణం, భారతీయులు చట్టసభలలో నిలిచి గెలిచిన కాలంలో పుట్టినందున విజయం, రెండవ ప్రపంచ యుద్ధకాలంలో పుట్టినందున ఒక కుమారునికి సమరం, మరొక కుమారునికి నియంత. తొమ్మిదవ సంతానానికి నౌవ్ గా పేర్లు పెట్టారు. హిందీ భాషలో నౌవ్ అంటే తొమ్మిది అని అర్థం. కుమార్తెలు మనోరమ, మైత్రి, విద్య. గోరా 25 ఏళ్ళ వయసు వరకు అస్తికుడే. తరువాత నాస్తిక సిద్ధాంతాలతో జీవితాంతం కృషి సల్పిన గోరా జీవితమే ఒక ఆదర్శం. ఆయన తన భార్యకి గర్భం వచ్చిన ప్రతిసారీ గ్రహణ సమయంలో గర్భవతిగా ఉన్న ఆమెను బయటకి తీసుకొని వెళ్లి తిప్పేవారు. గ్రహణం సమయంలో గర్భిణులు బయట తిరిగినంత మాత్రాన పుట్టబోయే పిల్లలకు గ్రహణం మొర్రి రాదు, అని నిరూపించటానికి. గోరా తన సంతానం అందరికీ, వారివారి అభీష్టం మేరకు, వర్ణాంతర వివాహాలు 'నాస్తిక పద్ధతిలో' జరిపించారు. ప్రముఖ కవి, దళిత కులానికి చెందిన గుర్రం జాషువా కూతురైన హేమలతను, తన కుమారుడైన లవణంకు వివాహం జరిపించిన ఆదర్శవాది గోరా. చెప్పింది చేసి చూపించిన మహనీయుడు ఆయన. 1970 లో బోస్టన్ లోనూ,1974లో హాలండ్ లోని అంష్టర్డాంలో జరిగిన అంతర్జాతీయ హ్యూమనిష్టు మహాసభలలో గోరా పాల్గొన్నారు. తెలుగులో ఒక వార పత్రిక 'సంఘం' ను స్థాపించి, దాని ద్వారా తన ఆశయాలను, లక్ష్యాలను ప్రజలలో విశేషంగా ప్రచారం చేశారు. గొప్ప సంఘసంస్కర్త, మానవతావాది, నాస్తిక ఉద్యమ నాయకుడు, హేతువాది అయిన గోరా, 26 -07 -1975 న విజయవాడ లోని నాస్తిక కేంద్రంలో ప్రసంగిస్తూ మరణించారు. గోరా శతజయంతి సందర్భంగా 2002 లో భారత ప్రభుత్వం, తపాలా బిళ్ళను విడుదల చేసింది. నాస్తికత్వం (దేవుడు లేడు), దేవుని పుట్టు పూర్వోత్తరాలు, జీవితం నేర్పిన పాఠాలు, నేను నాస్తికుడిని, సృష్టి రహస్యం, సంఘ దృష్టి, ఆర్థిక సమానత్వం, నాస్తికత్వం - ప్రశ్నోత్తరాలు, నాస్తికత్వం - ఆవశ్యకత తదితర రచనలు చేశారు. ఆయన కోడలైన శ్రీమతి హేమలతా లవణం తన తండ్రి జాషువా రచనలను వెలుగులోకి తెస్తూ, మామగారైన గోరా స్థాపించిన 'నాస్తిక కేంద్రాన్ని' కూడా సమర్థవంతంగా నడిపారు. ఆమె కూడా 19 -03 -2008 న నాస్తికకేంద్రం, విజయవాడలోనే మరణించారు.

## ఇండియన్స్‌కు జాబ్స్ ఇవ్వొద్దు

గూగుల్, మైక్రోసాఫ్ట్, వంటి భారీ టెక్ కంపెనీలు భారతీయులను నియమించుకోవడం ఆపి, అమెరికన్లపై దృష్టి పెట్టాలని, అమెరికా అధ్యక్షుడు ట్రంప్ బలమైన సందేశం పం పారు. ఆయన బుధవారం వాషింగ్టన్ డీసీలో జ రిగిన ఏఐ సదస్సులో మాట్లాడుతూ ఈ వ్యాఖ్య లు చేశారు. టెక్ కంపెనీల గ్లోబలిస్ట్ మైండ్‌సెట్ ను ఆయన విమర్శించారు. చాలా మంది అమెరికన్లు తమను పట్టించుకోవడం లేదన్న భావన లో ఉన్నట్టు పేర్కొన్నారు. దేశంలో లభించిన స్వేచ్ఛను వాడుకొని చాలా టెక్ కంపెనీలు ఇత ర దేశాల్లో పెట్టుబడులు పెడుతున్నాయన్నారు. తన పాలనలో ఆ రోజులు ముగిసిపోతాయని చెప్పారు. " మన దేశం లోని చాలా భారీ టెక్ కంపెనీలు చైనాలో కంపెనీలు నిర్మిస్తూ భారతీ య ఉద్యోగులను నియమించుకుంటూ ఐర్లాండ్‌ను అడ్డం పెట్టుకుని తక్కువ లాభాలు చూపు తూ స్వేచ్ఛను అనుభవించాయి. ఆ విషయం మీకు తెలుసు. అక్కడి ప్రజల అవకాశాలను ప ట్టించుకోకపోవడం నిర్లక్ష్యం చేయడం వంటివి చేశారు. ట్రంప్ పాలనలో ఆ రోజులు ముగిసిపోతాయి. ఏఐ రేసులో విజయం సాధించాలంటే సిలికాన్ వ్యాలీలో సరికొత్త దేశ భక్తి అవసరం. ఇక్కడ ఉన్న టెక్నాలజీ కంపెనీలు మొత్తం అమెరికా కోసమే . దేశానికే మొదటి ప్రాధాన్యం ఇస్తూ పనిచేయాలి. మీరూ అది చేయాలి. అదే నేను కోరుతున్నాను" అని ట్రంప్ పేర్కొన్నారు. ఈ సదస్సులో ట్రంప్ మేథకు సంబంధించి మూడు కీలక ఆదేశాలపై సంతకాలు చేశారు. ఏఐకు ఉన్న ఆటంకాలను తొలగించడం, అభివృద్ధిని వేగవంతం చేయడం, ఇక ప్రభుత్వ నిధులు పొందుతున్న సంస్థలు తయారు చేసే ఏఐ టూల్స్ రాజకీయంగా తటస్థ వైఖరితో ఉండేలా చూడటం వంటి అంశాలున్నాయి.

## థాయ్, కాంబోడియా సైనిక ఘర్షణలు..

థాయ్, కాంబోడియా సైనికుల మధ్య గురువారం తీవ్రస్థాయి ఘర్షణలు జరిగాయి. ఈ ఘటనల్లో కనీసం 11 మంది మృతి చెందారు. వీరిలో ఎక్కువ మంది పౌరులే అని వెల్లడైంది. సరిహద్దుల వెంబడి అనేక చోట్ల ఇరుపక్షాల మధ్య చిన్న పాటి ఆయుధాలు, రాకెట్లతో పరస్పరం దాడులు జరిగాయి, థాయ్‌లాండ్ ఓ దశలో విమానాలతో కూడా బాంబులు కురిపించింది. ఉదయం ఆరంభమైన పరస్పర కాల్పులు తీవ్రతరం కావడంతో థాయ్ గ్రామస్తులు సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లారు. పలు చోట్ల సహాయక శిబిరాలలో తలదాచుకుంటున్న జనం, గందరగోళం పరిస్థితుల వీడియోలు వెలుగులోకి వచ్చాయి. సరిహద్దు ప్రాంతాలలోని అత్యంత ప్రాచీన పురాతన ఆలయాలు, కట్టడాల గురించి తరచూ సాయుధ ఘర్షణలు జరగడం పరిపాటి అయింది. ప్రత్యేకించి 9వ శతాబ్దానికి చెంది ప్రీహ్ విహార్ గురించి 500 కిలోమీటర్ల దూరం సరిహద్దుల వెంబడి అప్రకటిత ఘర్షణలు జరగడంతో ఆగ్నేయాసియా ప్రాంతంలో యుద్ధ మేఘాలు కమ్ముకుంటున్నాయి.

## కరువు రక్కసి కాటేస్తోంది

ఇజ్రాయిల్ సాగిస్తున్న మారణ హోమంతో గాజాలో ఆకలి కేకలు మిన్నంటు తున్నాయి. అన్నార్తుల ఆర్తనాదాలతో నగరం ప్రతిధ్వనిస్తోంది. ఎక్కడ చూసినా కరువు విలయతాండవం చేస్తోంది. రెండు లక్షల మందికి పైగా పాలస్తీనియన్లు ఆహార అభద్రతతో కొట్టుమిట్టాడుతున్నారని సామాజిక మాధ్యమ వేదిక ఎక్స్‌లో యునిసెఫ్ ఇటీవల విడుదల చేసిన పోస్ట్ తెలిపింది. వారంతా తీవ్రమైన ఆహార కొరతతో ఇబ్బందులు పడుతున్నారని చెప్పింది. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే గాజాలో పెద్ద ఎత్తున ఆకలి మరణాలు సంభవిస్తాయని వందకు పైగా ఎన్జీఓలు హెచ్చరించాయి. గాజాలో తొమ్మిది లక్షల మంది చిన్నారులు ఆకలితో అలమటిస్తున్నారని ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలియజేసింది. వీరిలో 70,000 మంది ఇప్పటికే పౌష్టికాహార లోపంతో బాధపడుతున్నారు. గాజాలోని పేషెంట్స్ ఫ్రండ్స్ బెనెవొలెంట్ సొసైటీ ఆస్పత్రి వార్డులోకి వెళితే ఒళ్లు గగుర్పొడిచే దృశ్యాలు కన్పిస్తున్నాయి. డొక్కలు ఎండిపోయి, అస్థిపంజరాలుగా కన్పిస్తున్న పిల్లలతో ఆ ఆస్పత్రి కిటకిటలాడుతోంది. పడకలు చాలకపోవడంతో ఒక్కో బెడ్‌పై ఇద్దరేసి పిల్లలను ఉంచుతున్నారు. ప్రస్తుతం గాజా నగరంలో చిన్న పిల్లలకు వైద్య సేవలు అందించే బృందాలు రెండు మాత్రమే ఉన్నాయి. ప్రతి రోజూ 200 మందికి పైగా పిల్లలు చికిత్స కోసం ఆస్పత్రిలో చేరుతున్నారు. గాజాకు అత్యవసర సహాయ సామగ్రి చేరకుండా ఇజ్రాయిల్ దళాలు అష్టదిగ్బంధం చేయడంతో ఈ పరిస్థితి ఏర్పడిందని ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) అధిపతి తెలిపారు. సహాయాన్ని అడ్డుకోవడం, ఆంక్షలు విధించడం వంటి చర్యల కారణంగా గాజాలో ఆకలి సంక్షోభం తీవ్రతరమవుతోందని డబ్ల్యూహెచ్ఓ డైరెక్టర్ జనరల్ టెడ్రాస్ అద్హనమ్ గేబ్రియేసస్ హెచ్చరించారు. ఆహార సరఫరాలను మార్చి నుంచే ఇజ్రాయిల్ అడ్డుకోవడంతో ప్రస్తుతం గాజాలో ఆహార నిల్వలు అడుగంటుతున్నాయి. మేలో ఆంక్షలను పాక్షికంగా తొలగించినప్పటికీ సరఫరాలూ అరకొరగానే ఉన్నాయి. ఆహారం కోసం వేచి ఉన్న ప్రజలపై ఇజ్రాయిల్ సైనికులు జరుపుతున్న కాల్పుల్లో మే నుంచి ఇప్పటి వరకూ వెయ్యి మందికిపైగా మరణించారని ఐక్యరాజ్యసమితి తెలిపింది.

## మణిపుర్‌లో రాష్ట్రపతి పాలన పొడిగింపు..

మణిపుర్‌లో రాజకీయ సంక్షోభం నేపథ్యంలో ఈ ఏడాది ఫిబ్రవరి 13న అక్కడి ముఖ్యమంత్రిగా కొనసాగుతోన్న బీరెన్ సింగ్ తన పదవికి రాజీనామా చేసిన విషయం విదితమే. ఈ క్రమలోనే రాష్ట్రంలో పాలన రద్దు కాగా.. అప్పటి నుంచి రాష్ట్రపతి పాలన అమలులోకి వచ్చింది. మణిపుర్లో శాంతి భద్రతలు దిగజారడం, రెండు తెగల మధ్య ఘర్షణలు, పరస్పర ద్వేషాలు తీవ్రరూపం దాల్చడంతో రాష్ట్రపతి పాలనకు కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అయితే, అక్కడ పరిస్థితులు ఇప్పుడిప్పుడే సద్దుమణుగుతుండటంతో తాజాగా కేంద్రం మణిపుర్‌లో రాష్ట్రపతి పాలనను పొడిగించాలని నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు కేంద్ర హోంమంత్రి అమిత్ షా లోక్‌సభలో విషయంపై తీర్మానాన్ని ప్రవేశపెట్టగా, సభకు అందుకు ఆమోదం తెలిపింది. తాజాగా పరిణామంతో మణిపుర్ మరో ఆరు నెలల పాటు రాష్ట్రపతి పాలన కొనసాగనుంది. అందుకు సంబంధించి రాష్ట్రపత్రి కార్యాలయం నుంచి నోటిఫికేషన్ వెలువడింది. ఫిబ్రవరి 2026 వరకు మణిపూర్ రాష్ట్రం ప్రెసిడెంట్ రూల్‌లో ఉండనుంది.

## పుర్కాయస్థకు ముందస్తు బెయిల్

న్యూఢిల్లీ : న్యూస్‌క్లిక్ వ్యవస్థాపకుడు, ఎడిటర్ ఇన్ చీఫ్ ప్రబీర్ పుర్కాయస్థకు రెండు వేర్వేరు కేసుల్లో ఢిల్లీ హైకోర్టు బుధవారం ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. విదేశీ నిధులు స్వీకరించారంటూ ఢిల్లీ పోలీసులు పెట్టిన కేసు కూడా ఇందులో ఒకటి. అలాగే ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) దర్యాప్తు చేస్తున్న మనీ లాండరింగ్ కేసులో కూడా పుర్కాయస్థకు ఉపశమనం లభించింది. ఈ కేసులు 2020లో నమోదయ్యాయని కోర్టు పేర్కొంది. కానీ ఇప్పటివరకు దర్యాప్తులేవీ పూర్తి కాలేదని, చార్జిషీట్ దాఖలు కాలేదని కోర్టు పేర్కొంది. "దర్యాప్తులకు హాజరు కావాల్సిందిగా దరఖాస్తుదారుని 2023 నుండి ఇంతవరకు పిలిచిన దాఖలాలు కూడా లేవని పేర్కొంది. దరఖాస్తుదారుడు గౌరవప్రదమైన వ్యక్తి. 75ఏళ్ళకు పైబడిన వృద్ధుడు. సమాజంలో ఆయనకంటూ ఒక హోదా వుంది. వున్న సాక్ష్యాధారాలు ఏవైనా డాక్యుమెంటరీ తరహాలోనే వున్నాయి. కాబట్టి వాటిని తారుమారు చేసే అవకాశాలు లేవు, లేదా సాక్షులను ప్రభావితం చేసేందుకు కూడా అవకాశం లేదు." అని కోర్టు పేర్కొంటూ ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. 2018-19 ఆర్థిక సంవత్సరంలో అమెరికాలోని వరల్డ్‌వైడ్ మీడియా హోల్డింగ్స్ నుండి రూ.9.59కోట్ల మేరకు విదేశీ నిధులను న్యూస్‌క్లిక్ స్టూడియో ప్రైవేట్ లిమిటెడ్ స్వీకరించిందని పేర్కొంటూ ఢిల్లీ పోలీసులు ఎఫ్ఐఆర్ దాఖలు చేశారు. డిజిటల్ న్యూస్ వెబ్‌సైట్‌లో 26శాతం ఎఫ్‌డిఐలపై గల పరిమితిని అడ్డుకునేందుకు కంపెనీ షేర్ల విలువను ఎక్కువ చేసి చూపించి, ఈ పెట్టుబడులు పెట్టారని ఎఫ్ఐఆర్ పేర్కొంది. ఈ పెట్టుబడుల్లో 45శాతానికి పైగా మొత్తాలు సిబ్బంది వేతనాలు లేదా కన్సల్టెన్సీ ఫీజులకు, ఇతర ఖర్చులకు మళ్ళించారని కూడా ఆ ఎఫ్ఐఆర్ పేర్కొంది. ఈ ఎఫ్ఐఆర్ ప్రాతిపదికన ఇడి దర్యాప్తు చేపట్టింది. న్యూస్‌క్లిక్ కార్యాలయ ఆవరణల్లో, పలు ఇతర ప్రాంతాల్లో ఇడి సోదాలు నిర్వహించింది.

## పరువు నష్టం కేసులో రాహుల్ గాంధీకి బెయిల్



హిందూత్వ సిద్ధాంతకర్త, స్వాతంత్ర్య సమరయోధుడు వి.డి. సావర్కర్‌పై 2022లో భారత్ జోడో యాత్ర సందర్భంగా రాహుల్ గాంధీ చేసిన అనుచిత వ్యాఖ్యలపై పరువు నష్టం కేసు దాఖలయింది. అయితే ఆ కేసులో మహారాష్ట్రలోని నాసిక్ కోర్టు గురువారం ఆయనకు బెయిల్ మంజూరు చేసింది. చీఫ్ జుడీషియల్ మెజిస్ట్రేట్ ఆర్.సి.నర్వాడియా ముందు వీడియో ద్వారా హాజరయిన లోక్‌సభలోని ప్రతిపక్షనాయకుడు రాహుల్ గాంధీ 'నిర్దోషిని' అని వాదించారు. నాసిక్‌కు చెందిన దేవేంద్ర భుటాడ తన లాయర్ మనోజ్ పింగ్లే ద్వారా ఇండియన్ పినల్ కోడ్ 500, 504 కింద క్రిమినల్ పరువు నష్టం కేసు వేశారు. రాహుల్ గాంధీ తాను నిర్దోషినని వాదించాక, ఆయన తరఫు న్యాయవాది ఆయనకు బెయిల్ ఇవ్వాలని కోరారు. హింగోలిలోని విలేకరుల సమావేశంలో, 2022లో భారత్ జోడో యాత్ర సందర్భంగా రాహుల్ గాంధీ 'సావర్కర్ ముకులిత హస్తాలతో తనను విడుదలచేయమని కోరారు, తర్వాత తాను బ్రిటిష్ ప్రభుత్వానికి అనుగుణంగా పనిచేస్తానని అన్నారని రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు' అని ఫిర్యాదుదారుడు తన పరువునష్టం దావాలో పేర్కొన్నారు. సావర్కర్ మనుమడు పూణేలో దాఖలు చేసిన మరో పరువు నష్టం దావాను కూడా రాహుల్ గాంధీ ఎదుర్కొంటున్నారు.

## కేంద్రీయ విశ్వవిద్యాలయాల్లో అధ్యాపకుల కొరత

న్యూఢిల్లీ : ఓబీసీ, ఎస్టీ కేటగిరీల కింద కేంద్రీయ విశ్వవిద్యాలయాలకు మంజూరైన ప్రొఫెసర్ పోస్టులలో 80 శాతానికి పైగా ఖాళీగా ఉన్నాయని కేంద్ర ప్రభుత్వం పార్లమెంటుకు తెలియజేసింది. రాజ్యసభలో ఆర్జేడీ సభ్యుడు మనోజ్ కుమార్ ఝా అడిగిన ప్రశ్నకు విద్యా శాఖ సహాయ మంత్రి సుకాంత మజుందార్ సమాధానమిస్తూ కేంద్ర విశ్వవిద్యాలయాలలో కేటగిరీల వారీగా మంజూరైన, భర్తీ చేసిన ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల సమాచారాన్ని తెలియజేశారు. దాని ప్రకారం%ౌ%ఓబీసీ కేటగిరీ కింద 423 ప్రొఫెసర్ పోస్టులు మంజూరు కాగా కేవలం 84 పోస్టులు మాత్రమే భర్తీ అయ్యాయి. ఎస్టీ కేటగిరీలో 144 పోస్టులు మంజూరు కాగా 24 భర్తీ అయ్యాయి. అంటే 83 శాతం పోస్టులు ఖాళీగా ఉన్నాయన్న మాట. ఎస్సీ కేటగిరీలో 308 ప్రొఫెసర్ పోస్టులు మంజూరైతే 111 పోస్టులను భర్తీ చేశారు. ఈ కేటగిరీలో 64 శాతం పోస్టులు ఖాళీగా ఉన్నాయని మంత్రి అందజేసిన సమాచారాన్ని బట్టి తెలుస్తోంది. ఇక జనరల్ కేటగిరీ విషయానికి వస్తే 1,538 పోస్టులు మంజూరు కాగా 935 భర్తీ అయ్యాయి. ఈ కేటగిరీలో 39 శాతం పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అసోసియేట్ ప్రొఫెసర్ పోస్టుల ఖాళీలకు సంబంధించి ఎస్టీ కేటగిరీలో 307 పోస్టులకు 108, ఓబీసీ కేటగిరీలో 883 పోస్టులకు 275 భర్తీ అయ్యాయి. జనరల్ కేటగిరీలో 3,013 పోస్టులు మంజూరు కాగా 2,533 పోస్టులను భర్తీ చేశారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ల విషయానికి వస్తే ఖాళీలు తక్కువగానే ఉన్నాయి. ఓబీసీలలో 2,382 పోస్టులకు 1,838, ఎస్టీలలో 704 పోస్టులకు 595, ఎస్సీలలో 1,370 పోస్టులకు 1,180 పోస్టులు భర్తీ అయ్యాయి. జనరల్ కేటగిరీలో 6,285 పోస్టులకు 5,786 పోస్టులను భర్తీ చేశారు. మొత్తంగా చూస్తే దేశంలోని 56 సెంట్రల్ యూనివర్సిటీలలో 18,951 ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. వీటిలో 10,836 జనరల్ కేటగిరికి, 2,310 ఎస్సీ కేటగిరికి, 1,155 ఎస్టీ కేటగిరికి, 3,688 ఓబీసీ కేటగిరికి చెందినవి. మంజూరైన 18,951 పోస్టులలో 14,061 పోస్టులను భర్తీ చేశారు. వీటిలో 9,254 జనరల్ కేటగిరీ, 1,599 ఎస్సీ, 727 ఎస్టీ, 2,197 ఓబీసీ కేటగిరీకి చెందినవి.

## పాఠశాల భవనం పైకప్పు కూలి నలుగురు చిన్నారులు మృతి




జైపూర్: రాజస్థాన్ రాష్ట్రం ఝూలవర్ ప్రాంతం ప్లిప్లోడి ప్రభుత్వ పాఠశాలలో ఘోర ప్రమాదం జరిగింది. తరగతి గది పైకప్పు కూలి నలుగురు చిన్నారులు చనిపోయారు. ఉదయం పిల్లలు తరగతులకు హాజరవ్వగా ఉన్నట్టుండి పాఠశాల భవనం పైకప్పు కూలిపోయింది. ఈ ప్రమాదంలో 17 మంది చిన్నారులకు గాయాలవ్వడంతో ఆస్పత్రికి తరలించారు. గాయపడిన నలుగురు పరిస్థితి విషమంగా ఉందని ఆస్పత్రి వర్గాలు వెల్లడించాయి. ఘటనా స్థలానికి రెస్క్యూ సిబ్బంది చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. శిథిలాలను తొలగించి, చిన్నారులను బయటకు తీయడానికి స్థానికులకు రెస్క్యూ సిబ్బంది సహాయ పడుతున్నారు. గతంలో పాఠశాల శిథిలావస్థకు చేరిందని, కొత్త భవనం నిర్మించాలని గ్రామస్థులు మొరపెట్టుకున్న ఉన్నతాధికారులు, ఎంఎల్ఎ, ప్రజాప్రతినిధులకు పట్టించుకోలేదని ప్రజలు మండిపడుతున్నారు.

## రష్యాలో కుప్పకూలిన విమానం



రష్యాకు చెందిన ఏఎన్-24 విమానం రాడార్ నుంచి సంబంధాలు తెగిపోయి చైనా సరిహద్దుల్లోని తూర్పు ప్రాంతంలో కూలిపోయింది. ప్రమాద సమయంలో విమానంలో దాదాపు 49 మంది వరకు ప్రయాణికు లు ఉన్నారని తెలుస్తోంది. తొలుత విమానం అదృశ్యమైనట్టు వార్తలు రాగా, కాసేపటి క్రితమే కూలిపోయిందని అధికారులు నిర్ధరించారు. రష్యన్ వార్తా కథనాల ప్రకారం, గురువారం తెల్లవారుజామున 49 మంది ప్రయాణికులతో వెళ్తున్న రష్యా విమానం తొలుత అదృశ్యమయ్యింది. సైబీరియా చెందిన అంగారా ఎయిర్‌లైన్స్ ఏఎన్-24 విమానం బ్లాగోవెష్‌చెన్స్క్ నుంచి చైనా సరిహద్దుల్లో ఉన్న టిండా ప్రాంతానికి బయల్దేరింది. మరికొద్దిసేపట్లో ల్యాండింగ్ అయ్యే సమయానికి ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్లతో విమనానికి సంబంధాలు తెగిపోయాయి. దీంతో అప్రమత్తమైన యంత్రాంగం వెంటనే ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టింది. అదృశ్యమైన కొద్దిసేపటికే రష్యా అత్యవసర పరిస్థితుల మంత్రిత్వ శాఖ విమానం "కాలిపోతున్న ఫ్యూజ్‌లేజ్"ను కనుగొన్నట్టు తెలిపింది. అయితే ఆ విమానం ల్యాండ్ అయ్యేందుకు 15 కిలోమీటర్ల దూరంలో ఉండగా కూలిపోయినట్టు అధికార వర్గాలు తెలిపాయి. చైనా సరిహద్దుల్లోని టిండా విమానాశ్రయానికి చేరువలోనే విమాన ప్రమాదం జరిగింది. ప్రమాద సమయంలో విమానంలో ఐదుగురు పిల్లలు, ఆరుగురు సిబ్బందితో సహా 43 మంది ప్రమాణికులు ఉన్నారని రష్యన్ మీడియా కథనాలు తెలిపాయి. సహాయ చర్యల కోసం ప్రత్యేక దళాలను ఏర్పాటు చేశామని అధికారులు తెలిపారు. కాగా, ఘటనాస్థలంలో భారీగా మంటలు చెలరేగాయి. రెస్క్యూ సిబ్బంది ఘటనాస్థలానికి చేరుకొని సహాయక చర్యల్లో పాల్గొన్నారు. విమానం తొలుత ల్యాండింగ్‌కు ప్రయత్నించగా అది విఫలం కాగా, మరోసారి ల్యాండింగ్ చేసేటపుడు ప్రమాదానికి గురైనట్టు తెలుస్తోంది.

%Edited, Printed, Published and Owned by PURAM MAHESHWAR Printed at HARI HARA ART PRINTERS,H.No.6-185,Toopran,Dist.Medak, Telangana-502336. and Published at H.No. 4-50/18,Kallakal, Vill-Kallakal,(PO). Kadlakal,(M) Manoharabad, Dist.Medak-Telangana -502336. Editor: PURAM MAHESHWAR. RNI. No:TELTEL/2006/17154. Cell:800860999